క్లుప్తంగా

ఐటీడీఏ పీఓకు ఆహ్వానం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శివాలయంలో నేడు(శనివారం) శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కల్యాణానికి రావాలని ఆలయ కమిటీ చైర్మన్ తాడూరి రఘు, డైరెక్టర్లు శుక్రవారం ఐటీడీఏ పీఓ అంకిత్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిరుపతి, ముత్తయ్య, చంద్రబాబు, సాయిబాబా ఆలయ అర్చకులు సుదర్శనస్వామి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం



ఏటూరునాగారం: పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని తాళ్లగడ్డ రసూల్‌కుంట చెరువు వెనుకాల ఉన్న సాళ్ల బాబు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్లు రాంచందర్, నితీష్‌లు శుక్రవారం దాడులు నిర్వహించి పట్టుకున్నారు. దాదాపు 51.30 క్వింటాల బియ్యం పట్టుకున్నట్లు వారు వెల్లడించారు. బియ్యం నిల్వ చేసిన వ్యక్తుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్(జీసీసీగోదాం)కు తరలించారు. అక్రమ రేషన్ బియ్యం దందాకు చెక్కు పెట్టేందుకు దాడులు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి వెంట వీఆర్ఏ గంపల శంకర్ ఉన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరణ



మంగపేట: మండలంలోని కమలాపురం ఆటో స్టాండ్ సెంటర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓబుల్‌రెడ్డి భార్య అమల ఇద్దరు ఈనెల 13న ఇంటికి తాళం వేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కోడూరుపాడులోని వారి కుమార్తె ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం పక్కింటివారు ఫోన్‌చేసి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని దొంగలు పగలగొట్టి ఉండవచ్చని సమాచారం ఇచ్చారు. కాగా, శుక్రవారం ఉదయం వచ్చి చూసే సరికి ఇంట్లోని బీరువా తాళం తెరిచి అందులో ఉన్న సుమారు 02 తులాల బంగారం, 16 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.20 వేల నగదును ఎత్తుకు పోయినట్లు గుర్తించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు ఓబుల్‌రెడ్డి తెలిపారు.

సియోను ప్రార్థన మందిరంలో..

మంగపేట: మండలంలోని కమలాపురంలో సియోను ప్రార్థన మందిరం(చర్చి)లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్చి పాస్టర్ విజయరాజు, తన భార్య రేచల్ దంపతులు ఇద్దరు నెల 12న (ఆదివారం) సాయంత్రం చర్చికి తాళం వేసి గోవిందరావుపేటకు వెళ్లారు. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో చర్చి తలుపులు తెరిచి ఉన్నాయి, కోతులు ఇంట్లోకి బయటకు తిరుగుతున్నాయని పక్కింటి వారు ఫోన్‌చేసి తెలిపినట్లు పాస్టర్ విజయరాజు తెలిపారు. శుక్రవారం కమలాపురం చేరకున్న వారు చర్చిలోకి వెళ్లి చూడగా గుర్తుతెలియని దొంగలు చర్చి తాళం పగులగొట్టి లోనికి చొరబడి చర్చిలో ఉన్న ఆమ్లిఫైర్, హ్యాండ్ మైక్, టేబుల్ ఫ్యాన్ ఎత్తుకు పోయినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పాస్టర్ తెలిపారు.

యువతి అదృశ్యం



కల్యాణి

మంగపేట: యువతి అదృశ్యమైన సంఘటన మండలంలోని బోరునర్సాపురంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బోరునర్సాపురం గ్రామానికి చెందిన జనగం కృష్ణ కుమార్తె కల్యాణి(19) వరంగల్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. చదువుపై ఇష్టం లేక గత నాలుగు నెలల నుంచి ఇంటి దగ్గరనే ఉంటుంది. ఈనెల 15న ఉదయం 09 గంటల సమయంలో తనను వెతకవద్దు అని లెటర్ రాసిపెట్టి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో యువతి తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. యువతి ఆచూకీ తెలిసినట్లయితే వెంటనే మంగపేట ఎస్సై సెల్ నంబర్ 94407 95241, లేదా పోలీస్‌స్టేషన్ రైటర్ సెల్ నంబర్ 73829 35038కు సమాచారం తెలుపాలని కోరారు.



ములుగు రూరల్: జెడ్పీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో నాయకులు



వెంకటాపురం(కె): కేక్ కట్ చేస్తున్న నాయకులు



మంగపేటలో..

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

జిల్లా వ్యాప్తంగా కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని అన్నారు. పేద ప్రజలు, ఆసరా లేని కుటుంబాల్లో పెద్ద కొడుకులా భరోసా నింపుతున్నాడన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్న కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం: మొక్క నాటుతున్న నాయకులు



ఎస్ఎస్ తాడ్వాయి: కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగజ్యోతి



వెంకటాపురం(కె): మొక్క నాటుతున్న ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ



ఏటూరునాగారంలో..



వాజేడులో..



కన్నాయిగూడెం: మొక్క నాటుతున్న సర్పంచ్ పద్మ



ములుగురూరల్: ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



వాజేడులో..



మంగపేట: పీహెచ్‌సీలో పండ్లు అందజేస్తున్న లక్ష్మీనారాయణ



వాజేడు: పేరూరులో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


ఉత్సవాలకు సర్వం సిద్ధం



వాజేడు: భక్తుల కోసం వేసిన చలువ పందిళ్లు



ఏటూరునాగారం: రంగులతో శివాలయం



వెంకటాపురం(కె): ముస్తాబైన శివాలయం

- నేడు శివరాత్రి వేడుకలు
- ఆలయాల్లో ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

ఏటూరునాగారం: మండలంలోని శివాలయాలు శివరాత్రి వేడుకలకు సిద్ధమయ్యాయి. మండలకేంద్రంలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, రామన్నగూడెంలోని శివాలయం, షాపెల్లిలోని రాజన్నగుట్ట వద్ద నేడు(శనివారం) శివరాత్రి సందర్భంగా నిర్వహించబోయే శివపార్వతుల కల్యాణం కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణ మండపానికి పచ్చని పందిరి కోసం అడవిలో నుంచి పాలపారకను మేళాతాళాలతో ఆలయానికి తీసుకు వచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కల్యాణ మండపంపై అలంకరించి మామిడితోరాలను కట్టారు. అంతేకాకుండా విద్యుత్ దీపాలను ఆలయానికి అలంకరించి ముస్తాబు చేశారు. భక్తులు వచ్చేందుకు ప్రత్యేక క్యూలైన్లను, తాగునీటి వసతి, విద్యుద్ దీపాలు, వాహనాల పార్కింగ్‌లను కల్పించారు. స్థానిక శివాలయం చైర్మన్ తాడూరి రఘు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో శివ పార్వతుల కల్యాణానికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా ఎదుర్కోలు

శివపార్వతుల కల్యాణ మహోత్సాన్ని పురస్కరించుకొని శివాలయం ఆలయ ధర్మకర్తలు శుక్రవారం రాత్రి ఎదురుకోలు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. అందరికి బెల్లం పానకాన్ని పంపిణీ చేశారు. కల్యాణం నిర్వహించే విధానాన్ని, పాటించాల్సిన నియమాలను అర్చకుడు రాజ్‌కుమార్‌శర్మ భక్తులకు వివరించారు.

శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు

వెంకటాపురం(కె): మండల కేంద్రలోని ఉమా రామాలింగేశ్వర ఆలయాన్ని శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. నేటి నుంచి ఈ నెల 22 వరకు నిర్వహించే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. 18న స్వామి వారి కల్యాణం, 19న స్వామి వారి ఊరేగింపు, 20న రుద్రహోమం, 22న వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సూదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చలువ పందిల్లు, తాగు నీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.



ముస్తాబైన రామన్నగూడెం శివాలయం

వాజేడు: మండల పరిధిలోని జంగాలపల్లి, ప్రగళ్లపల్లి, అయ్యవారిపేట గ్రామాల్లో శివపార్వతుల కల్యాణానికి గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు. నేడు (శనివారం) రాత్రి స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు. అయ్యవారిపేట గ్రామంలో గోదావరి సమీపంలో ఉన్న పురాతణ ఆలయం వద్ద చలువాకు పందిల్లు వేశారు. జంగాలపల్లిలో శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణం నిర్వహించేందుకు కొంగాలవాగు సమీపంలో పందిల్లు వేశారు. మండల పరిధిలోని ప్రగళ్లపల్లి గ్రామంలో సతీసమేత శ్రీ కాశీఉమామహేశ్వర స్వామి వారి కల్యాణానికి ఏర్పాట్లను పూర్తి చేశారు.

విద్యార్థుల చేతిలో దేశ భవిష్యత్



ములుగు రూరల్: స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దేవ్‌సింగ్



మంగపేట: పుస్తకాలు అందజేస్తున్నగఫార్‌ఖాన్

ములుగు రూరల్: విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్యా దేవ్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులకు స్టడి మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళికబద్ధంగా చదువుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి

మంగపేట: విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని హబీబ్ మెడికల్ షాపు యజమాని గఫార్ ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, కమలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 12 మంది నిరుపేద విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను శుక్రవారం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సాహం అందించేందుకు తన వంతు సాయంగా పదేళ్ల నుంచి పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు చేయూతనందిస్తున్న గఫార్‌ఖాన్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్, హెచ్‌ఎం మేనక ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఏటూరునాగారం: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో పదో తరగతి చదువుతున్న డీఎస్ నవీన్ నాయక్, బీపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.కృష్ణ 2022–23లో సూపర్ స్టూడెంట్ రాష్ట్ర స్థాయి లైవ్ లెక్చర్ సిరీస్ ఎంపికై టీ–శాట్ ఛానల్ ద్వారా పాఠాలు చెప్పినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తుమికి వెంకటేశ్వరరాజు తెలిపారు. దీంతో శుక్రవారం మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థులను యజమాన్యం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఒక్కొక్కరు రూ.1500 నగదు బహుమతి పొందారన్నారు. వీరికి గైడ్‌గా మమత, రామ్మూర్తి వ్యవహరించారన్నారు. వీరిని రాష్ట్ర అదనపు కార్యదర్శి గురుకులం సర్వేశ్వరెడ్డి, డిప్యూటీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఓఎస్‌డీ శ్రీనివాస్ కుమార్ అభినందించారన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న సీతక్క

ములుగు: జిల్లా కేంద్రానికి చెందిన సరోజన, రాధ పాత సరోజనులను పలు కారణాలతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క శుక్రవారం పరామర్శించారు. సీతక్క వెంట జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్ మండల పార్టీ పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగ రవి బోయిన రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్, చింత కాంతి,చింతనిప్పుల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

ప్రతిభ పరీక్షకు విశేష స్పందన

ఏటూరునాగారం: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన పదో తరగతి ప్రతిభ పరీక్షకు విశేష స్పందన లభించిందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర ధనుష్, బట్ట స్వామి తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేవిధంగా త్వరలో రాబోయే పదో తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు ఒక్క మార్గదర్శకంగా ఈ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పరీక్షలను నిర్వహిస్తూ వారిని ప్రోత్సహిస్తోందన్నారు. ఈ ప్రశ్న పత్రానని ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ఆధ్వర్యంలో రూపొందించబడిందన్నారు. ప్రతిభ పరీక్షకు విద్యార్థులకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు తమ సంఘం ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మనోజ్, సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.



పరీక్ష పత్రాలను చూపిస్తున్న ఉపాధ్యాయులు

గుంతల పూడ్చివేత



వెంకటాపురం(కె): మండల కేంద్రలలోని శివాలయం సమీపంలోని కంకలవాగు బ్రిడ్జి సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలను జెడ్పీటీసీ పాయం రమణ సహకారంతో చేయూత స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, శశి కుమార్, నందిని, వర్మ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

వాజేడు: కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ శ్యామల శారద అన్నారు. మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలను చేయించుకుని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అభినవ్, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, శేఖర్, చిన్న వెంకటేశ్వర్లు, పంచాయతీ ఉప సర్పంచ్ కోటేశ్వరావు, నరేష్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ములుగు రూరల్: జిల్లాకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య ఆదేశాల మేరకు శిబిరం ఏర్పాటు చేశామని వైద్య సిబ్బంది తెలిపారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు వైద్యుడు మల్లికార్జున్ తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు మాధురి, ఏఎన్ఎం సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రవీందర్

మంగపేట: మండలంలోని చుంచుపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థినులకు ఏటూరు నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ ఆదేశాల మేరకు ఏసీఎంఓ కోడి రవీందర్, హెచ్‌ఎం చేల శాంతకుమారి స్టడీ మెటీరియల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాగులు, ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు, వాచ్, కాలిక్యులేటర్, తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటయ్య, వేణు, నర్సింగరావు, సునీత, సంధ్య, అంజని, పాల్గొన్నారు.